## నామినేషన్ల జాతర

◆ ఉమ్మడి జిల్లాలో 90 దాఖలు

మహబూబ్‌నగర్, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం సమయం దగ్గరపడుతుండడంతో అభ్యర్థులలో అలజడి ఉపందుకున్నది. అధికార పార్టీ నేతలు బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో స్వతంత్ర అభ్యర్థులతోపాటు ఇతర పార్టీల నేతలు నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ఆత్రుత కనబరుస్తున్నారు. ఈనెల 10వ తేదీ నామినేషన్ల స్వీకరణకు తుది సమయం కావడంతో ఆశావాహులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్ల దాఖలుకు గురువారం ఆసక్తి చూపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి 11 నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్‌ఎస్ నుంచి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. జడ్చర్లకు బీఆర్‌ఎస్ నుంచి లక్ష్మారెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మక్తల్ నియోజకవర్గం నుంచి చిట్టెం రామ్మోహన్ రెడ్డి బీఆర్‌ఎస్ తరపున నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి శ్రీహరి, బీఎస్పీ వర్కటం జనార్దన్‌రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు. వనపర్తికి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బీఎస్పీ నుంచి చిన్న రాములు, ప్రజాఏక్త పార్టీ నుంచి కమ్మరి సూర్యప్రకాశ్, అలియన్స్ ఆప్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుంచి కుందేళ్ల అర్జున్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమేశ్‌గౌడ్‌తోపాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నారాయణపేట నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బీజేపీ నుంచి రతంగ్‌పాండురెడ్డి, కాంగ్రెస్ నుంచి పర్నికరెడ్డి, బీఎస్పీ నుంచి బోదిగల శ్రీనివాస్, తెలుగు కాంగ్రెస్ నుంచి సంజీవ్‌రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నుంచి బీరం విజయ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. గద్వాల నియోజకవర్గం నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బండ్ల జ్యోతి బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కల్వకుర్తిలో బీజేపీ నుంచి తల్లోజు ఆచారి, స్వతంత్ర్య అభ్యర్థులతోపాటు పలు పార్టీల నుంచి తమ నామినేషన్లను సంబంధింత అధికారులకు అందజేశారు. అలంపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు, అచ్చంపేట నియోజకవర్గం నుంచి గువ్వల అమల బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.

### ఆరోరోజుకు తొమ్మిది నామినేషన్లు దాఖలు

వనపర్తి, నవంబర్ 9: వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ల పర్వం గురువారం జోరుందుకున్నది. ఆరోరోజు దాదాపు 9 నామినేషన్లు దాఖాలయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థికి పోటీగా పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు కొంతమంది పార్టీ బీఫారంతో వేస్తే మరికొంతమంది ఇండిపెండెంట్‌గా నిలిచేందుకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు తెలిపారు. నామినేషన్లు వేసివారిలో బీఆర్‌ఎస్ బీఫారంతో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బీఎస్పీ నుంచి నాగనమోని చెన్నరాములు, ధర్మ సమాజ్ పార్టీ తరపున రామకృష్ణ, ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా బి.ఉమేశ్‌గౌడ్, అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిపార్మ్స్ పార్టీ అభ్యర్థిగా కుందేళ్ల అర్జున్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా మంచిర్యాల జిల్లాకు సంబంధించిన దేవాపూర్ మండలం కాసిపేట్ గ్రామానికి చెందిన గొండి వెంకటరమణ, మరో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పూరి సురేశ్‌శెట్టి, అలాగే మరో ఇండిపెండెంట్ అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి నామినేషన్ వేయడంతో మొత్తం ఇప్పటివరకు తొమ్మిది నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.

## ప్రతిఅంశాన్ని క్షుణ్ణంగాపరిశీలించాలి

◆ ఎన్నికల పారదర్శకతకు నేరుగా సంప్రదించవచ్చు

◆ ఎన్నికల పరిశీలకులు, ఐపీఎస్ రాజీవ్ మల్హోత్ర

వనపర్తి టౌన్, నవంబర్ 9: అనుమానాస్పదంగా అనిపించే ప్రతిఅంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల పారదర్శకతపై ప్రజలు నేరుగా సంప్రదించవచ్చని నియోజకవర్గ ఎన్నికల పోలీస్ పరిశీలకుడు ఐపీఎస్ రాజీవ్ మల్హోత్ర పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడైనా ఎన్నికల ప్రభావితమైన అంశం ప్రజల దృష్టికి వస్తే మొబైల్ నెంబర్ 9026953688కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ప్రజలకు సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు ఉన్నారు.



ఎన్నికల పరిశీలకుడు రాజీవ్ మల్హోత్రను ఆహ్వానిస్తున్న ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి , కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### ఓటుహక్కును వినియోగించుకోవాలి

వనపర్తి టౌన్, నవంబర్ 9: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని నోడల్ అధికారి రామమహేశ్వర్‌రెడ్డి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పురుషుల డిగ్రీ కళాశాలలో నేను తప్పనిసరిగా ఓటు వేస్తాననే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ రాజ్యాంగం ఓటుహక్కు కల్పించిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం మెరుగ్గా ఉన్నా.. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందని, యువతీ, యువకులు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రలోభాలకు గురిచేస్తే సీవిజిల్, 1950 సెల్ ద్వారా సమాచారం అందజేయవచ్చని సూచించారు. యువత సరైన రాజకీయాల వైపు రావాలని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమన్నారు. అంతకుముందు ఓటుహక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, రాంబాబు, భాస్కర్ తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి రామమహేశ్వర్‌రెడ్డి

### వేరుశనగలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

లింగాల, నవంబర్ 9 : యాసంగిలో సాగు చేసిన వేరుశనగ పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయధికారి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సూరాపూర్ గ్రామ శివారులో సాగు చేసిన వేరుశనగ పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 5,400ఎకరాల్లో వేరుశనగ పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శాఖీయ, పూత దశలో ఉన్న పంటకు ఎకరాకు 200కిలోల జిప్సం వేసుకోవడం వలన దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. అదే విధంగా ఈ నెల 30వరకు వేరుశనగ విత్తనాలు వేసుకోవచ్చని రైతులకు సూచించారు.

### గంజాయి మొక్కలు పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 9: గంజాయి మొక్కలు సాగు, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆబ్కారీ శాఖ సీఐ గోపాల్ పేర్కొన్నారు. సీఐ కథనం ప్రకారం.. బుధవారం గట్టు మండలంలోని బలిగెరలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు సమాచారం మేరకు తన బృందంతో తనిఖీలు చేయగా.. గ్రామానికి చెందిన ఈరన్న పొలంలో గంజాయి మొక్కలు సాగుచేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 45 గంజాయి మొక్కలు ఉన్నట్లు గుర్తించి, మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శాంపిల్ నేపథ్యంలో కొన్ని మొక్కలను పక్కకు పెట్టి మిగతా మొక్కలను కాల్చి వేసినట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.4.50లక్షలు ఉంటుందని తెలియజేశారు. అనంతరం మొక్కలు సాగుచేసిన ఈరన్నను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. ఈరన్నను రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ బానోత్ పటేల్, ఆబ్కారీ శాఖ ఎస్సైలు రాజేందర్‌రెడ్డి, కృష్ణ, సిబ్బంది వేణు, మహేశ్, రాజు, షబ్బీర్ ఉన్నారు.

### ఎక్సైజ్ దాడులు

అమ్రాబాద్, నవంబర్ 9 : అచ్చంపేట ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి లిక్కర్‌ను సీజ్‌చేసి ఒకరిపై కేసు నమోదు చేసిన ఘటన బుధవారం రాత్రి పదర మండలంలోని మద్దిమడుగులో చోటుచేసుకుంది. ఎక్సైజ్ సీఐ కృష్ణ కథనం ప్రకారం మద్దిమడుగులో దాడులు నిర్వహించగా 12 లీటర్ల ఛీప్‌లిక్కర్, 7.8 లీటర్స్ బీర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి మల్లీశ్వరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జిల్లాస్థాయి కళాఉత్సవాలు ప్రారంభం



డ్రాయింగ్ పోటీలను పరిశీలిస్తున్న అధికారులు



ప్రారంభ ఉత్సవాల్లో నృత్యం చేస్తున్న చిన్నారి

వనపర్తి టౌన్, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జిల్లాస్థాయి కళా ఉత్సవాలను గురువారం డీఈవో నరహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళా ఉత్సవాల్లో భాగంగా కళలు, క్రాఫ్ట్, శాస్త్రీయ సంగీతం, సోలో యాక్షన్, పాటలు ఇలా పది విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు జిల్లాలోని 14మండలాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతిఅంశం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని మొత్తం పది విభాగాల్లోని 20మందిని రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలకు పంపించనున్నట్లు చెప్పారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా బైరోజు చంద్రశేఖర్, శంకరయ్య, సుజాత, పాండురంగయ్య, ప్రసన్న, లావణ్య, నిరీష, బంగారు బాబు వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ యుగంధర్, కృష్ణయ్య, పీఆర్పీలు బాలవర్ధన్, బాలేమియా, వాహిద్, రవికుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘1’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.